నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా..

- మరోసారి అవకాశం ఇవ్వండి
- ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

హనుమాన్ టెంపుల్‌లైన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ తదితరులు

అంబర్‌పేట/ కాచిగూడ, నవంబర్ 2: అంబర్‌పేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా...మరోసారి అవకాశం ఇవ్వండి అన్ని రంగాలను మరింతగా అభివృద్ధి చేస్తానని అంబర్‌పేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం కాచిగూడలోని చెప్పల్‌బజార్, హనుమాన్ టెంపుల్‌లైన్, దశరథ్‌తల్లీ తదితర ప్రాంతాల్లో మందలాది మందితో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, మరోసారి అశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారి జీవితాల్లో వెలుగులు నింపడంతో అంబర్‌పేట అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను రెండవసారి గెలిపించుకుని తీరుతామని ప్రజలు అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనలో అత్యంత ప్రాధాన్యత కల్పించామని, అందుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దానికి తోడు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. కాచిగూడలో పలు పార్టీల కార్యకర్తలందరూ రాజకీయాలకు అతీతంగా బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొనడం పార్టీకి కొండంతా బలం చేకూరింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామచందర్‌రాజు, బండ సూరి, అధ్యక్షుడు ఎర్రభీష్మా దేవ్, సునీల్‌బిడ్లాన్, కె.సదానంద్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బి.కృష్ణాగౌడ్, ఎల్.రమేశ్, మహేశ్‌కుమార్, ప్రతిభ, శాంతి, పట్లూరి సతీశ్, అనిల్‌యాదవ్, పాండురంగ, క్రాంతి, మున్నా సింగ్, శ్రీశైలం, శేషు, బబ్లూ, అశోక్, అంటోని, నర్సింగ్ బాబు, కిశోర్, బబ్బితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

ప్రచారానికి పదును..

అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ప్రచారం మరింత పదునెక్కింది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, కాలనీలు, బస్తీల్లో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని కుమ్మరివాడి, గజానంద్‌గడ్డ, భరత్‌నగర్ తదితర ప్రాంతాలలో డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి సీఎం కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. అభ్యర్థికి మంగళ హారతులు పట్టి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు శ్రీరాములుముదిరాజ్, అఫ్రోజ్‌పటేల్, పి.గెల్వయ్య, మిర్యాల రవీందర్, కిశోర్, నరహరి, రమేశ్, మహిళా నాయకురాళ్లు ప్రసూన, పద్మజముదిరాజ్, రజిత, మహేశ్వరి, శారద తదితరులు పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు వెంకటేశ్

కుమ్మరివాడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు వెంకటేశ్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మంగళహారతులు పడుతున్న మహిళలు

స్థానికులను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్

నా ఓటు మీకే వేస్తా అంటున్న మహిళ

టీడీపీ నేతలను ఓటు అభ్యర్థిస్తున్న అభ్యర్థి కాలేరు వెంకటేశ్

స్థానికులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న కాలేరు వెంకటేశ్

తనకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

కాలేరుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

పటేల్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, నవంబర్ 2: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా అంబర్‌పేట డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్దార్థ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పటేల్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ పార్టీ శ్రేణులతో కలసి పాల్గొని బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కాలేరు వెంకటేశ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాలేరు సహకారంతో రోడ్డు పనులు పూర్తి

ప్యాచ్‌వర్క్ పనులు చేయిస్తున్న సంతోష్‌కుమార్

కాచిగూడ, నవంబర్ 2: గోల్నాక డివిజన్‌లోని నెహ్రూనగర్ పరిసర ప్రాంతాల్లో రోడ్డు గుంతలుగా మారడంతో కొన్ని రోజులుగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెహ్రూనగర్, కబేళా రోడ్డు బాగుచేయాలని స్థానికులు గురువారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు పి. సంతోష్‌కుమార్ సిబ్బందితో బస్తీలో రోడ్డు ప్యాచ్ పనులను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, నవంబర్ 2: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (50)గురువారం ఫలక్‌నుమా-శివరాంపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై బూడిద రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నటు తెలిపారు. వివరాలకు 8712568495లో సంప్రదించాలని తెలిపారు.

చికిత్స పొందుతూ..బాలుడు మృతి

కాచిగూడ,నవంబర్ 2: ప్రమాదవశాత్తు రైల్లోంచి పడిన చిన్నారి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని మూడున్నర సంవత్సరాల బాలుడు గత నెల 30వ తేదీన యాకత్‌పుర-ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌ల మధ్య లలితాబాగ్ బ్రిడ్జి సమీపంలో రైలు పట్టాల పక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఆ బాలున్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

కాచిగూడకు చెందిన పెయింటర్ ..

కాచిగూడ,నవంబర్ 2: ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఏఎస్సై జి.మోతిలాల్ తెలిపిన ప్రకారం.. కాచిగూడకు చెందిన ఎం.కృష్ణ(55) పెయింటర్. గత నెల 28వ తేదీన వరకు మద్యం సేవించి లింగంపల్లి ఎక్స్‌రోడ్ సమీపంలో ఉన్న వుడ్‌సైడ్ హోటల్ ఫుట్‌పాత్‌పై పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు కృష్ణను చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఏఎస్సై తెలిపారు.